# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 24-04-2016**

రానున్నరోజుల్లో పత్తి పంట తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదంలో ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు సూచించారు. ఈ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం, రైతులకు చేయాల్సిన సూచనలు, ప్రభుత్వ కార్యాచరణ తదితర అంశాలపై ఈ నెల 29న జరిగే కలెక్టర్ల సదస్సులో కూలంకషంగా చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.
ప్రపంచ వ్యాప్తంగా పత్తి ధరలు పడిపోతున్నాయి. దేశీయ మార్కెట్లో కూడా ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయి. వీటితో సంబంధం లేకుండా రైతులు పెద్ద ఎత్తున పత్తి సాగు చేస్తున్నారు. అధిక పెట్టుబడి పెట్టి సరైన ధర రాక నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం పత్తి ఎగుమతి సుంకాన్ని కూడా పెంచేలా నిర్ణయం తీసుకన్నది. పత్తి ఎగుమతులపై విధించే పన్నులో రాయితీని రద్దు చేసే విషయంలో నైరోబిలో జరిగిన డబ్ల్యుటిఓ సమావేశంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకం కూడా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో పత్తి మరింత సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం వుంది. ఈ ప్రభావం తెలంగాణ రైతులపై పడకుండా చూసేందుకు అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వాస్తవ పరిస్థితిని వివరించాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ శాఖ అధికారులు కూడా పాల్గొని విస్తృత చర్చ జరిగేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిని సిఎం కోరారు.

**సిపిఆర్ఓ టు సిఎం**